

# నవభూమి కరీంనగర్

అనుబంధం

27 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## అర్హులందరికీ రైతు భరోసా

# వర్తింపచేస్తాం



**పాలకుర్తి, –నవభూమి:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసాను కచ్చితంగా అందించి తీరుతామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండ లం పరిధిలోని జయ్యారం, పుట్నూర్ గ్రామాల్లో మేడిపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పలు పథకాలకు రూపకల్పన చేసి అమలుచేస్తోందన్నారు. రైతులకు ప్రయోజనం కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్వింటాలుకు 2,320 రూపాయల మద్దతు ధరను చెల్లిస్తున్నామన్నారు. రైతులు దుమ్ము,ధూళి లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గత ప్రభుత్వం గుట్టలు, పుట్టలు, సాగుకు నోచుకోని భూములకు సైతం రైతు బంధు చెల్లించి రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సహకార సంఘం చైర్మన్ మామిడాల ప్రభాకర్, సీవో వైద్య రమేష్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్, కన్నా ల పీఏసీఎస్ చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎంపీడివో పొల్సాని శశికళ, తహసీల్దార్ ఎం జ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్, మాజీ సర్పంచ్‌లు మల్లెత్తుల శ్రీనివాస్, పర్శవేణి శ్రీనివాస్ యాదవ్, నాయ కులు నార సత్తయ్య, కొప్పు ప్రసాద్, మేడం బాపు తదితరులతో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే ఎవరినీ ఉపేక్షించం





## రోడ్డు ప్రమాదాల నివారణకు

# పటిష్ట చర్యలు..




**కోల్‌సిటీ, –నవభూమి:** రామగుండం కమిష నరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రోడ్డు ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సీపీ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనరేట్‌లో పెద్దప ల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని పోలీస్, రెవెన్యూ, మున్సిప ల్, రవాణాశాఖ, నేషనల్ హైవేఅథారిటీ, ఆరోగ్యశాఖ ఆర్అండ్ బీ, ఆర్టీసీ తదితర విభాగాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ రోడ్డు భద్రత అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పి దాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 18నుంచి 45సంవత్సరాలలోపు వారే ఎక్కువగా చనిపోతున్నార ని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు. నేషనల్ హైవే 63, 363, స్టేట్ హైవే 01, 155, 24, 15, ఇతర రహదారులపై పోలీస్ శాఖ ద్వారా బ్లాక్ స్పాట్‌లను గుర్తించామని, వీటిని ఆర్అండ్‌బీ, నేషనల్ హైవే అథారిటీ, మున్సిపల్ తదితర విభాగాల అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్ లను పరిశీలించాలన్నారు. ప్రమాదాలకు కారణాలను గుర్తించి నివారణ పరిష్కారాలు చేపట్టాలన్నారు. రేడియం స్టిక్కర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. రహదారులపై అవసరమైన చోట వాహన వేగాన్ని తగ్గించే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, జంక్షన్ల వద్ద పాదచారులు దాటే ప్రాంతా ల్లో జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్ రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వాహనం ఎంత వేగం తో వెళుతున్నది వాహన చోదకుడికి తెలిసేలా వేగాన్ని సూచించే డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేయాల న్నారు. సర్వీస్ రోడ్లు వేసేందుకు ప్రతి పాదన సిద్ధం చేయాలన్నారు. సమావే శంలో పెద్దపల్లి డీసీపీ చేతన, అదన పు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్‌లా ల్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, జిల్లా రవాణాధికారి రంగారావు, ఎంవీ ఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని, పెద్దపల్లి, మంచి ర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు రమేష్, జీ కృష్ణ, ఆర్ ప్రకాష్, వెంకటే శ్వర్లు, రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సీసీఎస్ ఏసీపీ వెంకటస్వామి, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్‌రావు, డీఎంహెచ్‌ఓ ప్రమోద్ కుమార్, పంచాయితీరాజ్ ఈఈ గిరీష్‌బాబు, ఆర్అండ్‌బీ డీఈ లింగ రాజు, టెక్నికల్ ఆఫీసర్ బాలకృష్ణ, హెచ్‌కేఆర్ మేనేజర్ రామ కృష్ణ, రామగుండం డిప్యూటీ కమిషనర్ రాజు, పెద్దపల్లి మున్సి పల్ కమిషనర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ బేస్డ్ విద్య కేంద్రాల్లో ఎంఈఓ తనిఖీలు



**చొప్పదండి,అక్టోబర్ 26(నవభూమి):** చొప్పదండి మండలంలో హెూం బేస్డ్ విద్య కేంద్రాల్లో మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ శనివారం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని గ్రామాల హెచ్ బి ఇ పర్యవేక్షణలో భాగంగా ఆర్నకొండ కేంద్రాన్ని సందర్శించారు. అవంతిక అనే విద్యార్థి మానసిక రుగ్మతలను తెలుసుకొని పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఇఆర్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సిఆర్పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపల్ సాధారణ సమావేశం



**చొప్పదండి, అక్టోబర్ 26(నవభూమి):** చొప్పదండి మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టవలసిన పనులను కౌన్సిల్ ఆమోదించింది. స్వచ్ఛ ఆటోల కొనుగోలు, ఎన్టీఆర్ చౌరస్తాలో, తాసిల్దార్ కార్యాలయం వద్ద టాయిలెట్ల మరమ్మత్తులు, డంప్ యార్డు నిర్వహణ తదితర పనులను సమావేశం ఆమోదించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జాగ్రత్తలే శ్రీరామ రక్ష

**పెద్దపల్లి–నవభూమి:** జీవన శైలిలో మార్పులు, పోషకాహార లోపం, అపరిశుభ్రత తదితర కారణాలతో పిల్లల్లో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలను రాష్ట్రీయ బాలస్వాస్థ కార్యక్రమం(ఆర్బీఎస్కే)లో పరీక్షించగా వచ్చిన ఫలితాలు ఆలోచింపచేస్తున్నాయి. ఎక్కువ మంది పిల్లలు దంత, చర్మ, కంటి, రక్తహీనత, గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నట్లు తేలింది.2,033 మంది బాధితుల గుర్తింపు జిల్లాలో ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో పది వైద్య బృందాలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాయి. పాఠశాలల్లో ఏటా రెండు సార్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు సార్లు పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో మొత్తం 706 అంగన్‌వాడీ కేంద్రాల్లో 31,707 మందిని పరీక్షించారు. 2,375 మందికి మందులు పంపిణీ చేసి 263 మందిని ఆసుపత్రులకు రెఫర్ చేశారు. 560 పాఠశాలల్లో 39,890 మందికి పరీక్షలు జరిపారు. 4,842 మందికి మందులు అందించి, 1,770 మందిని రెఫర్ చేశారు. జిల్లాలో మొత్తం 2,033 మంది పిల్లల్లో వివిధ వ్యాధులను గుర్తించారు.రుగ్మతలకు ప్రధాన కారణాలు ప్రతి రోజూ స్నానం చేయకపోవడం, ఉతికిన దుస్తులు వేసుకోకపోవడంతో ఎక్కువ మంది పిల్లలు చర్మ సంబంధ వ్యాధుల బారిన పడుతున్నారు.జంక్ ఫుడ్, తీపి పదార్థాలు, కేకులు, బర్గర్లు, భోజనం తిన్న తర్వాత నోటిని శుభ్రం చేసుకోకపోవడంతో దంతాల్లో సూక్ష్మ కణాలు చేరి హాని కలిగిస్తున్నాయి.ఎక్కువ సమయం ఫోన్లు, టీవీలు చూస్తుండటంతో కంటి సమస్యలు పెరుగుతున్నాయి.కూరగాయలు, పండ్లు తీసుకోకపోవడంతో పౌష్టికాహార లోపం తలెత్తుతోంది. ఫలితంగా శారీరక ఎదుగుదల క్షీణిస్తోంది.ఆరోగ్యంగా ఉండాలంటే..రోజుకు రెండు సార్లు స్నానం చేయడంతో పాటు భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి.రాత్రి భోజనం తర్వాత తప్పనిసరిగా దంతాలు శుభ్రం చేసుకోవాలి.టీవీలు, ఫోన్లు, కంప్యూటర్లను ఎక్కువ సమయం చూస్తే కళ్లు పొడిబారి చూపు సమస్యలు తలెత్తుతాయి.

# ముఖ్యమంత్రి ,మంత్రులు, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



**చొప్పదండి, అక్టోబర్ 26 (నవభూమి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేనేతలకు చేయూత కింద 37.49 కోట్లు విడుదల, నూలు రంగు రసాయనాలు కొనుగోలులో 45 కోట్లు రాయితీ ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. చేనేత సహకార సంఘం ,పవర్ లూమ్ సంఘం, చేనేత కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ భూంరెడ్డి, ఏఎంసి చైర్మన్ కొత్తూరు మహేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుముల స్వప్న, పట్టణ మహిళకాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప, చేనేత సంఘాల నాయకులు అనుమాండ్ల నర్సయ్య, ఎన్నం మునిందర్, మాజీ ఎంపీపీ కృష్ణ హరి, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, తోడేటి డేవిడ్,ఎలిగేటి తిరుపతి, సిరిపురం ప్రభాకర్, పెంటి భూమయ్య,రాజేశం,లచ్చన్న, కళ్యాణపు శ్రీనివాస్ మల్లమ్మ ,సత్తమ్మ ,మచ్చ రమేష్ ,గుర్రం రమేష్, కడారిశంకర్, సునీత, పెద్ది రాజేందర్, అనుమాండ్ల సత్యం, ఎండి జహంగీర్, పాలూరు ప్రసాద్ పాల్గొన్నారు.

# మున్సిపల్ వార్డు అధికారిపై దాడికి నిరసన

**చొప్పదండి అక్టోబర్ 26 ( నవభూమి):** వనపర్తి జిల్లా కొత్తకోట మునిసిపల్ వార్డ్ అధికారి జయరామ్ పై జరిగిన దాడికి నిరసనగా చొప్పదండి మున్సిపల్ వార్డు అధికారులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అకారణంగా, అహంకార పూరిత ధోరణి తో వార్డు అధికారిపై దాడి చేసిన కొత్తకోట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ పటేల్, వార్డ్ అధికారులు సాగర్, మహేష్, లక్ష్మయ్య, వీరేశం, కొమురయ్య, సుధాకర్ ,మల్లయ్య, లలిత రమాదేవి, జ్యోతి ,ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులను ఇబ్బంది పెడితే ఎవరినీ ఉపేక్షించం



**జూలపల్లి–నవభూమి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు హెచ్చరించారు. మండలం లోని పెద్దాపూర్, తెలుకుంట, చీమలపేట, నాగులపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణారావు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల్లో జరిగిన దోపిడీ విధానంతో రైతులు నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుం దన్నారు. కాగా, తెలుకుంట ప్రభుత్వ పాఠశాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయు లు రవిందర్, పోతునూరి సునితలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్, విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, ఏపీఎం సుధాకర్, ఆర్ఐ సంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, నాయకులు దండె వెంకటేశం, కందుకూరి అంజయ్య, బండి స్వామి, రవిం దర్‌రెడ్డి, రవిందర్‌రావు, పలువురు పాల్గోన్నారు.

# కాస్మోటిక్ కిట్లు రాలే!

**జగిత్యాల–నవభూమి:** పేద కుటుంబాలకు చెందిన బాలబాలికలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఏర్పాటు చేసిన మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు సమస్యలకు నిలయంగా మారాయి.ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.1.20 లక్షల వరకు వెచ్చిస్తున్నా తరచూ సమస్యలు ఎదురవుతున్నాయి. అద్దె భవనాల్లో పూర్తిస్థాయిలో వసతులు లేకపోగా కనీసం నిత్యావసరాల విషయంలో నిర్లక్ష్యంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.బాలురు 928... బాలికలు 771 జిల్లాలో 5 మైనారిటీ గురుకుల పాఠశాలలు, అనుబంధంగా జూనియర్ కళాశాలలు ఉన్నాయి. జగిత్యాలలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో 349 మంది, జగిత్యాల బాలికల గురుకుల పాఠశాలలో 404 మంది, కోరుట్లలో 281, మెట్పల్లిలో 298, ధర్మపురిలో 367 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో బాలురు 928 మంది, బాలికలు 771 మంది విద్యనభ్యసిస్తున్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రతి 3 నెలలకు ఒకసారి కాస్మోటిక్ కిట్లను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఇందులో 2 దువ్వెనలు, 1 టూత్ బ్రష్, టూత్ పేస్టులు చిన్నవి 3, కొబ్బరి నూనె బాటిల్, ఫేస్ పౌడర్ చిన్నవి 3, స్నానపు సబ్బులు, బట్టల సబ్బు 1 ఉంటాయి. ప్రత్యేకంగా దోబీ గురుకులానికి వచ్చి దుస్తులు ఉతకడంతో ఒక సబ్బు 3 నెలలకు సరిపడుతుండగా, స్నానపు సబ్బు ఒక్కరికి 15 రోజులకు కూడా సరిపడటం లేదు. అయితే 3 నెలలకు ఒకసారి సరఫరా చేసే కాస్మోటిక్ కిట్లు ఏడాదిన్నర నుంచి రావడం లేదు. గతేడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో కిట్లు సరఫరా కాగా ఆ తరువాత నుంచి కాస్మోటిక్ కిట్ల ఊసే లేకుండా పోయింది.మైదానాలు ఎక్కడ? విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి, ఆరోగ్యం, సోదరభావం, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా మైనారిటీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు సరఫరా చేస్తోంది. ఇందులో క్రీడా పరికరాలతో పాటు, బూట్లు, సాక్సులు, సమదుస్తులు అందచేస్తోంది. ప్రతి పాఠశాలలోనూ వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, అద్దె భవనాల్లో గురుకులాలు నిర్వహిస్తుండటంతో మైదానాలు మాత్రం అందుబాటులో లేవు. దీంతో సెలవు దినాల్లో మైదానానికి తీసుకెళ్లి ఆటలు ఆడించాల్సిన పరిస్థితి నెలకొంది.

